News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :292 | ఖమ్మం | శుక్రవారం, డిసెంబర్ 6, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అల్లు అర్జున్‌పై కేసు.. ఏ2గా నమోదు



- తొక్కిసలాట, మహిళ మృతి ఘటనలో ఏ2గా నమోదు
- ఏ1గా సంధ్య టాకీస్ యాజమాన్యం
- థియేటర్ మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం
- పుష్ప 2 షోకు అల్లు అర్జున్ వస్తున్నట్లు వాళ్లు చెప్పలే
- సెక్యూరిటీ మేనేజర్‌పైనా కేసు నమోదు చేశాం: డీసీపీ
- బెనిఫిట్ షోలు వద్దంటూ విద్యార్థి సంఘాల నిరసన
- మృతురాలు రేవతి ఫ్యామిలీని ఆదుకోవాలని డిమాండ్
- రేవతి కొడుకు శ్రీతేజ్ పరిస్థితి విషమం..72 గంటలు గడిస్తే తప్ప ఏం చెప్పలేమన్న డాక్టర్లు

ఏపీలో టీడీపీ , వైసీపీ నేతల మధ్య ఘర్షణ



ముషీరాబాద్, సినీ నటుడు అల్లు అర్జున్‌పై కేసు నమోదైంది. తొక్కిసలాట, ఓ మహిళ మృతి ఘటనలో ఆయనను పోలీసులు ఏ2గా చేర్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా చేర్చారు. పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ లోని సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ వచ్చారు.

వివరాలు 2లో..

- ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వు.. తప్పులుంటే ప్రశ్నించు
- అందరం కలిసి మంచి సంప్రదాయం నెలకొల్పుదాం: సీఎం రేవంత్
- ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పును ఎవరైనా గౌరవించాల్సిందే
- రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కలిసి పనిచేద్దాం
- తెల్వక చిల్లర పనులు చేస్తున్న కేటీఆర్, హరీశ్‌ను కూసోబెట్టి బుద్ధి చెప్పండి
- ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నం
- భేషజాలకు పోకుండా కార్యక్రమానికి రావాలని కేసీఆర్‌కు సూచన
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం యాప్ ప్రారంభం
- నియోజకవర్గానికి 3,500 చొప్పున ఈ ఏడాది 4.50 లక్షల ఇండ్లు



## కేసీఆర్.. పెద్దరికం నిలుపుకో..
## అసెంబ్లీకి వచ్చి సలహాలివ్వు

ముఖ్యమంత్రికి ఎంత ప్రాధాన్యం ఉంటదో ప్రతిపక్ష నాయకుడికి కూడా అంతే ప్రాధాన్యం ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీకే రావడం లేదని, దీన్ని ఏవిధంగా చూడాలన్నారు. "ప్రతిపక్ష నాయకుడి కుర్చీ ఖాళీగా ఉండడం తెలంగాణకు మంచిది కాదు. అందుకే మీరు సభకు రండి. మీ అనుభవాన్ని, మీ చతురతను ఉపయోగించి, పాలకపక్షాన్ని ఇరుకునపెట్టండి. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా మీకు ఎంతో అనుభవం ఉంది కదా? ఆ అనుభవంతో మాకు మంచి సలహాలు ఇవ్వండి. నిర్దిష్టమైన సూచనలు చేయండి. వయసులో, అనుభవంలో మీరు పెద్దవాళ్లు. ఆ పెద్దరికాన్ని నిలబెట్టుకోండి" అని కేసీఆర్‌కు సూచించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవానికి కేసీఆర్‌ను ఆహ్వానించామని.. ఇప్పుడు డిసెంబర్ 9న జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు

వివరాలు 2లో..

### హరీశ్, కేటీఆర్‌ను కూసోపెట్టుకొని చెప్పండి

మొదటి 6నెలలు ఎన్నికల కోడ్ వల్ల పాలనపై పెద్దగా దృష్టిపెట్టలేకపోయామని, అధికారులతో కనీసం సమీక్ష కూడా చేయలేకపోయామని సీఎం రేవంత్ తెలిపారు. మిగిలిన ఐదారు నెలల్లో పరిపాలనను గాడిలో పెట్టి ముందుకు తీసుకెళ్తున్నామని.. కేసీఆర్‌కు ఈమాత్రం అవగాహన ఉండాలి కదా అని అన్నారు. "హరీశ్‌ది, కేటీఆర్‌ది చిన్నపిల్లల మనస్తత్వం. పిల్లలు అవతలివాళ్ల దగ్గర మంచి ఆటబొమ్మ ఉందంటే అది కావాలనుకుంటరు. దక్కదనుకుంటే దాన్ని విరగొట్టి ఆనందం పొందుతరు. అలాంటి ఆలోచనవాళ్లిద్దరిది. తమ దగ్గర లేని అధికారం భట్టి విక్రమార్క దగ్గరో, రేవంత్‌రెడ్డి దగ్గ రో ఎందుకుండాలె అని లాక్కునే ప్రయత్నం హరీశ్, కేటీఆర్ చేస్తున్నరు" అని తెలిపారు. తాము చేసింది రూ.52 వేల కోట్ల అప్పు అని, అదే విషయాన్ని చెప్తే కేటీఆర్, హరీశ్‌రావు లక్ష కోట్ల అప్పు చేశారంటూ బుకా యిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. "ఇలాంటి సమయంలో అన్ని అనుభవాలు ఉన్న చంద్రశేఖర్‌రావు ఆ ఇద్దరినీ కూర్చోబెట్టి మాట్లాడి మంచి దారిన పెట్టాలి. అలా కాకుండా ఎటమటంగా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకపోతది. ప్రతిరోజూ మీ తప్పులను సరిదిద్దడం పక్కనపెడ్తే.. మీ అప్పులను మోయడానికి నడుం వంగిపోతున్నది. ప్రతినెలా రాష్ట్రంలో ఉద్యోగస్తులకు రూ.6,500 కోట్ల జీతాలు ఇస్తే కేసీఆర్ చేసిన అప్పులకు మరో రూ.6,500 కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తున్నది" అని సీఎం అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు

మంచి ముహూర్తం వెయిట్ చేస్తుండ్రు

కాంగ్రెస్‌లో చేరిన సోయం, ఆత్రం



బీజేపీ నేత, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో వీరిద్దరూ హస్తం పార్టీలో చేరారు. అనంతరం

వివరాలు 2లో..


## లెక్కలేసి కొట్టేశారు

- కాకినాడ పోర్టు, సెజ్‌లో వాటాలు గుంజుకున్న కేసులో.. ఆ ఆడిట్ కంపెనీ విజయసాయిరెడ్డి నామినీయే!
- పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీకి ఆయనతో అత్యంత సన్నిహిత సంబంధాలు
- కుట్రలో భాగంగానే ఆ సంస్థకు స్పెషల్ ఆడిట్ బాధ్యతలు
- రాష్ట్ర ప్రభుత్వానికి రూ.965 కోట్లు ఎగవేశారంటూ తప్పుడు నివేదికలు
- కేఎస్‌పీఎల్ వివరణలు తిరస్కరణ
- 41.12 శాతం వాటాలు అరబిందో పరమయ్యాక.. అవే వివరణలకు ఆమోదం
- ఎగవేత రూ.9.03 కోట్లేనని ఆడిట్ నివేదిక
- దర్యాప్తులో గుర్తించిన సీఐడీ




వివరాలు 2లో..

## ఏపీలో జ్యుడిషియల్ ప్రివ్యూ చట్టం రద్దు



- ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం
- ఏపీ జ్యుడిషియల్ ప్రివ్యూ చట్టం రద్దును ఆమోదించిన గవర్నర్
- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

వివరాలు 2లో..

## పైరవీలు ఉండవ్.. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

మంత్రి పొన్నం ప్రభాకర్



అర్హులైన లబ్ధిదా రులకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ముందుకు వెళ్తు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్, ముషీరాబాద్ నియోజ కవర్గంలోని 81 మంది లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్

వివరాలు 2లో..

## కౌశిక్‌రెడ్డి అరెస్టు.. ఉద్రిక్తత

- బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌ను బెదిరించిన కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అడ్డుకునేందుకు భారాస శ్రేణుల యత్నం
- వేర్వేరు ఠాణాలకు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిల తరలింపు



నాటకీయ పరిణామాలు, వాదోపవాదాలు, తీవ్ర ఉద్రిక్తత మధ్య భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని గురువారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్‌తో దురుసు ప్రవర్తన,

వివరాలు 2లో..



## రాష్ట్రానికి గూగుల్

వివరాలు 2లో..

కృత్రిమ మేధో సహకారం

విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో ఏఐ సేవలు


పౌర సేవలు మరింత సులభతరం: మంత్రి లోకేశ్

ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధుల కీలక ఒప్పందం

## ఎఫ్ఐఆర్ లో ఏ1గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి

- కాకినాడ పోర్టు వ్యవహారంలో ఆనం వెంకటరమణారెడ్డి ప్రెస్ మీట్
- జగన్ జేబుదొంగ అని అప్పుడే చెప్పామని వెల్లడి
- కేవీ రావును బెదిరించడం వెనుక జగన్ ఉన్నాడని ఆరోపణ

వివరాలు 2లో..



# కేసీఆర్.. పెద్దరికం నిలుపుకో.. అసెంబ్లీకి వచ్చి సలహాలివ్వు

- మొదటి పేజి తరువాయి

కూడా ఆహ్వానిస్తామని, భేషజాలకు పోకుండా రావాలని కోరారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని.. మన రాష్ట్రంలో కూడా అలాంటి సంప్రదాయం నెలకొల్పుదామని కేసీఆర్‌కు సూచన చేశారు. "మీ పిల్లలు(కేటీఆర్ , హరీశ్‌రావు) తెల్వక అల్లరిచిల్లర పనులు చేస్తున్నరు. వారిని కూర్చోబెట్టి మాట్లాడండి. ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని చెప్పండి. అట్ల కాకుండా మారీచ, సుబాహుల్లా, రాహువు, కేతువుల్లా మా ప్రభుత్వం మీదికి ఉసిగొల్పడం మంచిదా? చంద్రశేఖర్‌రావు గారు.. ఆలోచిం చండి" అని సీఎం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను గురువారం సెక్రటేరియెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేసీఆర్ వచ్చి 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

**కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలి**

2014లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని కేసీఆర్‌కు అప్పగిస్తే.. సరిగ్గా పదేండ్లలో ఆయన రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని తమకు అప్పజెప్పారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇన్ని అప్పులు చేయడమే కాకుండా వేల ఎకరాల భూములను అమ్మేశారని, లక్షల ఎకరాల పేదల భూములను గుంజుకున్నారని, అప్పులకు మిత్తి చెల్లించడానికి మళ్లీ అప్పుజేసే పరిస్థితి కల్పించారని అన్నారు. "మా చేతికి అధికారం రాగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గ్రహించి శాసనసభలో మా భట్టి విక్రమార్క వైట్‌పేపర్ ప్రవేశపెట్టిండు. అక్కడి నుంచి ఒక్కొక్కటే పరిష్కరించుకుంటూ మేం ముందుకువస్తున్నం. మీరు(బీఆర్ఎస్ పాలనలో) చేసిన తప్పులు సరిదిద్దేందుకు, అప్పులు తీర్చేందుకు మాకు సమయం పడుతున్నది. ఇలాంటి టైంలో ప్రతిపక్ష పార్టీ నేతగా చంద్రశేఖర్‌రావు మాకు సహకరించాలి. సమయం ఇవ్వాలి. ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత రాజశేఖర్ రెడ్డి.. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఆ మంచి సంప్రదాయం ఉండె. 2008 ఉప ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్ రావు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిండు. కాంగ్రెస్ లో చేరేందుకే హరీశ్ రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చినయ్. కానీ, సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని హరీశ్ చెప్పిండు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్నప్పుడే రాజశేఖర్‌రెడ్డిని హరీశ్‌రావు కలిసిండు. మరి ఇప్పుడేమైంది? ఏడేండ్లు నేను ప్రతిపక్షంలో ఉన్నా.. ఆ రోజుల్లో ముఖ్యమంత్రులను , మంత్రులను కలిసి నిధులు రాబట్టుకునేది. నారాయణపేట%-% కొడంగల్ లిఫ్ట్ స్కీం సహా పలు ప్రాజెక్టులను అట్లనే తెచ్చుకున్నం" అని గుర్తుచేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కేసీఆర్ కలవలేదని, పదేండ్లు ఆయన సచివాలయానికి కూడా రాలేదని, పదేండ్ల పాత సంప్రదాయాన్ని దెబ్బతీసి పాలకపక్షం, ప్రతిపక్షం అంటేనే శత్రువులు అన్నట్లుగా వాతావరణాన్ని సృష్టించారని మండిపడ్డారు. "పది సంవత్సరాలు మీరు ఏం చేశారని మేము అడుగతలేం. ప్రజలే గమనించి, మీకు ఇవ్వాల్సిన స్థానం ఇచ్చిన్రు. ఇప్పటికైనా మానసిక పరివర్తన రావాలి. ఒక ప్రధాన ప్రతిపక్ష నేతగా మీ విధానం ఏమిటో స్పష్టంచేయాలి. ఈ ప్రభుత్వమే నడవద్దా? ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవద్దా? తెలంగాణను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీకు లేదా? ప్రభుత్వమంటే 64 మంది కాంగ్రెస్ శాసనసభ్యులేనా? 119 మంది కలిస్తేనే ప్రభుత్వం. పాలకపక్షంగా విధానపరమైన నిర్ణయాలు చేసే బాధ్యతను జనం మాకు ఇచ్చిన్రు. వాటిని విశ్లేషించడం ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన బాధ్యతను మీకు ఇచ్చిన్రు. మన పాత్రలను మనం అందరం పోషించాలి" అని కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**పేదలకు ఇండ్లు కట్టియ్యలే కానీ.. ఆయన కట్టుకున్నడు**

2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని సీఎం రేవంత్ తెలిపారు. "ఇందిరమ్మ ఇండ్లను పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనా కాలంలో కేవలం 65 వేల ఇండ్లు పూర్తి చేసిండు. గత కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇండ్ల పూర్తికి మేం రూ.195 కోట్లు కేటాయించాం. కేసీఆర్ పదేండ్ల కాలంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదు.. కానీ, ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సెక్రటేరియెట్‌ను, గజ్వేల్, జన్వాడల్లో ఫాంహౌస్‌లు నిర్మించుకున్నరు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నరు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదు.. ఆయన చెప్పినట్లు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదని.. కానీ, కాలనీకో బెల్టు షాపు పెట్టిచ్చిండు" అని విమర్శించారు.

**ఐటీడీఏ ప్రాంతాల్లో ప్రత్యేక కోటా**

సొంత ఇల్లును ఆత్మగౌరవంగా ప్రజలు భావిస్తారని.. ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇండ్లు నిర్మించి ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలను. కూడు.. గూడు.. గుడ్డ.. నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకొచ్చారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారు. ఇండ్ల నిర్మాణం చేపట్టారు" అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ సీఎంగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇండ్లు కేటాయించారని, ఆ తర్వాత కాలంలో వారికి ఇండ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తమ ప్రభుత్వం ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాల్లో గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తుందని సీఎం రేవంత్ వెల్లడించారు. జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని తెలిపారు. నల్లమల్లలోని చెంచులు.. ఆదిలాబాద్‌లోని గోండులు.. భద్రాచలంలోని కోయలు.. ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో, తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని ఆయన వెల్లడించారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.

# అల్లు అర్జున్‌పై కేసు..ఏ2గా నమోదు

- మొదటి పేజి తరువాయి

దీంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడటంతో తొక్కిసలాట జరిగి ముసురాంబాగ్‌కు చెందిన రేవతి చనిపోయింది. ఆమె 11 ఏండ్ల కొడుకు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆ బాబు ఆరోగ్యం విషమంగా ఉంది. ఘటనపై గురువారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో మీడియాకు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ వివరాలు వెల్లడించారు. అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యం, సెక్యూరిటీ మేనేజర్‌పై కేసు రిజిస్టర్ చేసినట్లు చెప్పారు. "సంధ్య థియేటర్ మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యమే తొక్కిసలాటకు ప్రధాన కారణం. అల్లు అర్జున్ వస్తాడన్న సమాచారం పోలీసులకు ఇవ్వలేదు. తోపులాట జరగకుండా చూడటంలో యాజమాన్యం విఫలమైంది.

అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లేందుకు అనువుగా ఏర్పాట్లు కూడా చేయలేదు. దీంతో అతన్ని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. అల్లు అర్జున్‌తో కలిసి థియేటర్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. లోపల ఉన్నోళ్లు బయటికొచ్చేందుకు ట్రై చేయడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కొడుకు శ్రీతేజ్ హెల్త్ కండీషన్ సీరియస్‌గా ఉన్నది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశాం"అని డీసీపీ అక్షాంశ్ యాదవ్ తెలిపారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్**

రేవతి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ డిమాండ్ చేశారు. గురువారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్, సంధ్య థియేటర్ యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా అల్లు అర్జున్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా అడ్వొకేట్ యమునా గౌడ్ తో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పోలీసులు పర్మిషన్లు ఇవ్వొద్దు: విద్యార్థి సంఘాలు**

బెనిఫిట్ షోలు రద్దు చేయాలని, మృతురాలు రేవతి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డిమాండ్ చేసింది. గాయపడిన శ్రీతేజ్ కు మెరుగైన చికిత్స అందించాలని కోరింది. సంధ్య థియేటర్ ముందు గురువారం విద్యార్థి సంఘాల నేతలు ధర్నా చేశారు. బెనిఫిట్ షోల పేరుతో అభిమానుల మధ్యలోకి సెలబ్రిటీలు వస్తామని చెప్తే పోలీసులు అనుమతులు ఇవ్వొదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మూర్తి, నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగి రేవతి చనిపోయిందన్నారు. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అల్లు అర్జున్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కనీస ఏర్పాట్లు చేయని థియేటర్ మేనేజ్‌మెంట్‌పై క్రిమినల్ కేసు రిజిస్టర్ చేయాలన్నారు.

# లెక్కలేసి కొట్టేశారు

వైకాపా హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)ల్లోని రూ.3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులైన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ఆడిట్ కంపెనీ వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి నామినీయేనని దర్యాప్తులో సీఐడీ గుర్తించింది. చెన్నై కేంద్రంగా పనిచేసే ఈ సంస్థకు.. ఆయనతో అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని తేల్చింది. కేఎస్‌పీఎల్‌లో కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (కేఐహెచ్‌పీఎల్)కు ఉన్న 41.12 శాతం వాటాను ఎలాగైనా లాక్కోవాలనే కుట్రలో భాగంగా.. కేఎస్‌పీఎల్‌లో స్పెషల్ ఆడిట్ కోసం నాటి వైకాపా ప్రభుత్వ పెద్దలు, విజయసాయిరెడ్డి కలిసి ఈ కంపెనీని నియమించినట్లు నిర్ధారణకు వచ్చింది. వారి కుట్రలో భాగంగానే కేఎస్‌పీఎల్ 2014-19 మధ్య వచ్చిన ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాటా రూ.965 కోట్ల మేర ఎగవేసినట్లుగా ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్లతో ఈ సంస్థ ఆడిట్ నివేదిక సిద్ధం చేసినట్లు తేల్చింది. ఇప్పటికే పలువురిని విచారించిన సీఐడీ అధికారులు ఈ మేరకు కీలక ఆధారాల్ని సేకరించారు. ఈ కుట్రలో పాత్రధారులు ఇంకెవరు ఉన్నారనేది ఆరా తీస్తున్నారు.

**ఇతర పోర్టుల ఊసే లేదు..**

'ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో నడుస్తున్న పోర్టులన్నింటిలోనూ పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ కంపెనీతో స్పెషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు 2019 నవంబరు 13న వైకాపా ప్రభుత్వం మెమో జారీ చేసింది. అయితే మిగతా పీపీపీ పోర్టుల్లో ఈ ఆడిట్ సాగలేదు. కేవలం కేఎస్‌పీఎల్‌లోనే చేపట్టారు. ఆ నివేదిక అడ్డం పెట్టుకుని అందులోని వాటాలు లాక్కోవటమే దీని వెనకున్న ప్రధాన కుట్ర' అని సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. ఒక్క కేఎస్‌పీఎల్ పోర్టులోనే స్పెషల్ ఆడిట్‌కు ఆదేశిస్తే కావాలనే చేయిస్తున్నారనేది తెలిసిపోతుందనే ఉద్దేశంతో మిగతా పీపీపీ పోర్టుల్లోనూ ఆడిట్‌కు ఆదేశించినట్లు మెమో ఇచ్చారని నిర్ధారణకు వచ్చింది. అప్పట్లో ఏం జరిగిందనేదానిపై సంబంధీకులందర్నీ విచారించి, వాంగ్మూలాలు నమోదు చేస్తోంది.

**చెయ్యి మారగానే..**

స్పెషల్ ఆడిట్ నిర్వహించిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ.. కేఎస్‌పీఎల్ రాష్ట్ర ప్రభుత్వానికి వాటా కింద చెల్లించాల్సిన మొత్తంలో రూ.965 కోట్లు ఎగవేసిందంటూ 2020 మార్చి 30న నివేదిక సమర్పించింది. దానిపై 30 రోజుల్లోగా అభిప్రాయాలు చెప్పాలంటూ 2021 జనవరి 1న ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవో కేఎస్‌పీఎల్‌కు లేఖ రాశారు. ఆడిట్ సమయంలో పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ లేవనెత్తిన ప్రశ్నలు, అభ్యంతరాలన్నింటికీ కేఎస్‌పీఎల్ సమాధానాలు, సమగ్ర వివరణలు పంపింది. అవి ఆమోదించదగ్గవి కాదంటూ ఆ సంస్థ వాటిని తిరస్కరించింది. కేఎస్‌పీఎల్‌లోని 41.12 శాతం వాటాలు అరబిందో పరం కాగానే గతంలో కేఎస్‌పీఎల్ పంపించిన వివరణలు, సమాధానాలనే ఆడిట్ సంస్థ అంగీకరించేయడం గమనార్హం. అంతేకాదు ప్రభుత్వానికి ఎగవేశారన్న రూ.965 కోట్ల మొత్తాన్ని రూ.9.03 కోట్లకు కుదించి నివేదిక ఇచ్చింది' అని సీఐడీ గుర్తించింది. కొద్ది నెలల వ్యవధిలోనే ఆడిట్ నివేదికలో అన్ని వందల కోట్ల వ్యత్యాసం ఎలా వచ్చిందంటూ సీఐడీ వారిని ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది.

# కౌశిక్‌రెడ్డి అరెస్టు.. ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

విధులను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడిన కేసులో అరెస్టు చేసి.. బంజారాహిల్స్ ఠాణాకు తరలించారు. ఆయన కారును సీజ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, భారాస ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లి.. ఆయన అరెస్టును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో హరీశ్‌రావును గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద హైడ్రామా**

సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ విభాగం డీజీ శివధర్‌రెడ్డిలు తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు బుధవారం బంజారాహిల్స్ ఠాణాకు వచ్చారు. ఆ సమయంలో విధుల్లో భాగంగా బయటకు వెళ్తున్న తన పట్ల కౌశిక్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించారని, తన వాహనాన్ని అడ్డుకుని తిరిగి ఠాణాలోకి వెళ్లేలా చేశారంటూ బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 57, 126(2), 127(2), 132, 224, 333, 351(3), 191(2), రెడ్‌విత్ 190, రెడ్‌విత్ 3(5) తదితర 10 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు కొండాపూర్ కొల్లా లగ్జేరియాలోని ఆయన నివాసానికి ఉదయం 8.30 గంటల సమయంలో పోలీసులు వచ్చారు. గేటెడ్ కమ్యూనిటీ లోపలికి ఇతరులెవరూ వెళ్లకుండా ప్రధాన ద్వారాన్ని మూసేశారు. పోలీసులు వచ్చిన సమయంలో కౌశిక్‌రెడ్డి ఇంటి నుంచి బయటకు రాకపోవడం, సహకరించకపోవడంతో దాదాపు గంటకుపైగా హైడ్రామా నడిచింది. వారితో కొద్దిసేపు మాట్లాడిన ఆయన ఓ గదిలోకి వెళ్లి తలుపు గడి పెట్టుకున్నారు. తనను అరెస్టు చేసి ఇబ్బంది పెడితే ఆత్మహత్య చేసుకుంటానని ఆయన బెదిరించారని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత నచ్చజెప్పడంతో గదిలో నుంచి బయటకు వచ్చారు. 10.45 గంటల సమయంలో పోలీసులు ఆయనను బంజారాహిల్స్ స్టేషన్‌కు తరలించారు. కౌశిక్‌రెడ్డిపై గతంలో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులపై పోలీసులు గురువారం ఆరా తీయగా.. 31 ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 13 కేసులు ఈ ఏడాదే నమోదయ్యాయి.

అంతకుముందు కౌశిక్‌రెడ్డి ఇంటికి పోలీసులు వచ్చారనే సమాచారంతో 9.30 గంటలకు మాజీ మంత్రి హరీశ్‌రావు కొల్లా లగ్జేరియాకు వచ్చారు. పోలీసులు అనుమతించకపోవడంతో గేటు వద్ద కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. భారాస నేతల్ని పోలీసులు అదుపు చేస్తున్న సమయంలో హరీశ్ తన వాహనాన్ని వేగంగా లోపల ఉండే కౌశిక్‌రెడ్డి నివాసానికి తీసుకెళ్లారు. అరెస్టు గురించి పోలీసుల్ని ప్రశ్నించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, స్థానిక నాయకులు రాగా.. వారిని కమ్యూనిటీ గేటు దగ్గరే పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదానికి దిగారు. శంభీపూర్ రాజు గేటు దూకి లోపలికి వెళ్లారు. జగదీశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావును పోలీసు వాహనంలో తరలిస్తుండగా భారాస నేతలు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. వాహనం తాళాలు లాక్కునేందుకు శంభీపూర్ రాజు యత్నించారు. ఉద్రిక్తత, నిరసనల మధ్య హరీశ్‌రావును గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనను విడుదల చేయాలంటూ భారాస నాయకులు, కార్యకర్తలు పలు దఫాలుగా స్టేషన్ ఎదుట బైఠాయించారు. రాత్రి 8.30 గంటలకు హరీశ్‌రావును పోలీసులు వదిలేశారు. అనంతరం అర్ధరాత్రి కౌశిక్‌రెడ్డిని విచారణ నిమిత్తం కొత్తపేటలోని జడ్జి నివాసానికి తరలించారు. వాదనలు విన్న జడ్జి రెండు ష్యూరిటీలతో కౌశిక్‌రెడ్డికి బెయిల్ మంజూరుచేశారు.

# ఎఫ్ఐఆర్ లో ఏ1గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి

కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ. 2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ. 2,689 కోట్ల విలువైన షేర్లను రూ. 494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా... వారి వెనుక ఉన్న జగన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని... వాస్తవాలను బయట పెట్టాలని... ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**అప్పుడు మా మాట ఎవరూ నమ్మలేదు!**

జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపు లకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు.

కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరిం చారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెం ట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు.

**చెన్నై నుంచి తీసుకురావాల్సిన అవసరం ఏంటి?**

రూ. 1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్ లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా?

ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదు... జగన్ రెడ్డి. కర్త కర్మ క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలి... అని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

మహేశ్‌కుమార్‌గౌడ్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్న కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే తమతో టచ్ లో ఉన్నారని తెలిపారు.ఆ ఎమ్మెల్యేలు మంచి ముహూర్తం చూసుకొని హస్తం పార్టీ కండువా కప్పుకుంటారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని పేర్కొన్నారు.

## పైరవీలు ఉండవ్.. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి పేజి తరువాయి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎలాంటి, పైరవీలు, అవకతవకలు లేకుండా చూసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ స్లమ్స్ లో నివసించే వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ను అధిగమించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతీ పేదవాడికి సొంతిల్లు అనేది డ్రీమ్ అని మంత్రి పొంగులేటి అన్నారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతీ గ్రామానికి అధికారులు వచ్చి అర్హుల వివరాలు సేకరిస్తారని చెప్పారు. పేదవాడు అయితే చాలు ఏ పార్టీ అని చూడకుండా ఇండ్లు ఇస్తామన్నారు.

## ఏపీలో జ్యుడిషియల్ ప్రివ్యూ చట్టం రద్దు

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జ్యుడిషియల్ ప్రివ్యూ చట్టంను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. టెండర్ల విధానంలో పారదర్శకత ఉండాలంటూ వైఎస్ జగన్ ప్రభుత్వం 2019లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జ్యుడిషియల్ ప్రివ్యూ పారదర్శకత) చట్టాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని జ్యుడిషియల్ ప్రివ్యూ జడ్జిగా నాడు ప్రభుత్వం నియమించింది. వంద కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయం ఉన్న పనుల టెండర్ ముసాయిదా షెడ్యూల్‌ను ముందుగా జ్యుడిషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి పరిశీలించాలని నాడు జగన్ సర్కార్ నిర్ణయించింది.

అయితే.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జ్యుడిషియల్ ప్రివ్యూతో ఎలాంటి ప్రయోజనం లేదని రాష్ట్ర కేబినెట్ అభిప్రాయపడింది. టెండర్ల జారీలో కేంద్ర మార్గదర్శకాలు, విజిలెన్స్ కమిషన్ నిబంధనలు పాటిస్తున్నందున ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో నోటిఫికేషన్ జారీ అయింది.

## రాష్ట్రానికి గూగుల్

దైనందిన జీవితంలో ప్రజలకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సెల్‌ఫోన్ ద్వారా ఆయా సేవలు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'ఈజ్ ఆఫ్ లివింగ్' విధానాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం.. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఉపాధ్యక్షుడు, ఎండీ బిక్రమ్‌సింగ్ బేడి, ఏపీ రియల్‌టైం గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనిద్వారా సంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఏఐ ఆధారిత సేవల శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్‌తో ఒప్పందం దోహదం చేస్తుంది. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే సీఎం లక్ష్యం. స్టార్టప్‌లను ప్రోత్సహించడంతో పాటు వాటి ప్రయోజనాలను అందుబాటులోకి తేవాలన్నదే గూగుల్ ఒప్పందం ముఖ్య ఉద్దేశం." అని పేర్కొన్నారు. పాలనలో ఏఐ వినియోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న సీఎం ఆలోచనకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని గూగుల్ మ్యాప్స్ జీఎం లలితా రమణి పేర్కొన్నారు.

**ఒప్పందంలో కీలక అంశాలు**

**1. విద్య, నైపుణ్యాభివృద్ధి**

విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేలమందికి గూగుల్ నైపుణ్య శిక్షణ అందిస్తుంది. రోజువారి జీవితంలో ఏఐని భాగస్వామ్యం చేయడం, ఉత్పాదకత పెంచడం ఈ కోర్సులో అంతర్భాగం. సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనలిటిక్స్ జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ సహకారం అందిస్తుంది.

ప్రభుత్వ ఏజెన్సీల కోసం నైపుణ్య కార్యక్రమాలను అందించేందుకు గూగుల్ క్లౌడ్ సహకరిస్తుంది. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధ్యాపకులకు సాంకేతిక మద్దతు ఇస్తుంది. నైపుణ శిక్షణలో భాగంగా గూగుల్ డెవలపర్ కమ్యూనిటీ ప్రోగ్రాంలు, ఆండ్రాయిడ్, యాప్ స్కిల్లింగ్ డెవలప్‌మెంట్ శిక్షణలకు గూగుల్ యాక్సెస్ లభిస్తుంది.

**2. స్టార్టప్ ఎకోసిస్టం**

మెంటార్‌షిప్, నెట్‌వర్కింగ్ అవకాశాలను కల్పించడం.. స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రాంల కోసం గూగుల్ యాక్సెస్ ఇస్తుంది. ఏపీ స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో కలిసి పనిచేస్తుంది. అర్హత కలిగిన ఏఐ స్టార్టప్‌లు క్లౌడ్ క్రెడిట్‌లు, సాంకేతిక శిక్షణ ద్వారా వ్యాపార మద్దతు పొందే వెసులుబాటు ఉంటుంది.

**3. సుస్థిరత**

గాలి నాణ్యత, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో గూగుల్ సహకారం అందిస్తుంది.

**4. వైద్య సేవల రంగం**

ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం, రోగ నిర్ధారణ ఫలితాలను వేగవంతం చేయడంలో సహకారం. హెల్త్ ఏఐ ఇమేజింగ్ మోడల్‌లకు యాక్సెస్ అందించడం, ఎల్ఎల్ఎంల ద్వారా ఉత్పాదకరంగంలో ఏఐ అప్లికేషన్‌ల వినియోగానికి అవకాశాల పరిశీలన. ఏఐ డెవలపర్ ఫౌండేషన్స్ ద్వారా పరిశోధన కార్యక్రమాలకు మద్దతు.

**5. ఏఐ పైలట్లు**

వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్‌సైట్ ఆధునికీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో క్లౌడ్ టెక్నాలజీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులకు సహకారం.

**గూగుల్‌తో ఒప్పందం ఓ గొప్ప ముందడుగు**

**సంస్థ ప్రతినిధులతో చంద్రబాబు**

ఈనాడు, అమరావతి: ఏఐ రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం గొప్ప ముందడుగని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ఉండవల్లిలోని తన నివాసంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఉపాధ్యక్షుడు, కంట్రీ ఎండీ బిక్రమ్‌సింగ్ బేడి, సంస్థ ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. లోకేశ్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి ముందు వారు సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

## భూకంపాలు తెలంగాణ సురక్షిత ప్రాంతమే, మానవ తప్పిదాలతోనే సమస్యలు



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ (షౌకత్ అలి):** ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకచోట భూకంపాలు వస్తూనే ఉంటాయి వీటి తీవ్రతను బట్టి మన దేశాన్ని మొత్తం ఐదు రకాల సిస్మిక్ జోన్లుగా విభజించారు .వీటిలో గుజరాత్ ,ఉత్తర ప్రదేశ్ ,హిమాచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలు 5 జోన్ లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భూకంపాలు తీవ్రస్థాయిలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. తక్కువగా భూకంపాలు వచ్చే 2వ జోన్ లో తెలంగాణ ఉంది .రాష్ట్రంలోని గోదావరి పరివారక ప్రాంతం కొంతమేర మాత్రమే మూడో జోన్లో ఉంది .తెలంగాణలో మానవ తప్పిదలతో మినహా భూకంపాలు పెద్దగా రావని శాస్త్రవేత్తలు చెబుతున్నారు .గనుల తవ్వకాలు రిజర్వాయర్ల నిర్మాణాలు పెరుగుతున్న కొద్దీ భూకంపాలు వచ్చే అవకాశాలు పెరికొచ్చని పరిశోధనలద్వారాగుర్తించారు. సాధారణంగా ఇట్టి స్కేల్ పై 5 కి పైగా మ్యాగ్నెట్ క్యూట్ వచ్చే భూకంపాలును ఎక్కువ తీవ్రత ఉన్నవిగా గుర్తిస్తారు. జపాన్ లో 6 దాటితే తీవ్రంగా ఉన్నట్లు లెక్కిస్తారు. గోదారి ప్రాంతం జోన్ 3 లో ఉన్నందుకే 5.3 తీవ్రత ములుగు ప్రాంతంలో ఏర్పడిన భూకంప కేంద్రం గురించి వివరిస్తున్న డాక్టర్ ప్రకాష్ కుమార్. భౌతిక పరిశోధన సంస్థ ఎన్జీఆర్ఐ డైరెక్టర్ మాట్లాడుతూ ఎన్ జి ఆర్ ఐ కి తెలంగాణాలో 10 పది ప్రాంతాలలో భూకంపలేఖినీలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా జనవరి 1 నుండి అక్టోబర్ 31 వరకు 143 భూకంపాలు సంభవించాయి .వీటి తీవ్రత భూకంపం లేఖినిపై ఐదు లోపు నమోదయినట్టు ఢీల్లి లోని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజి వెల్లడించింది.గోదావరి రీజియన్ మినహా ఇస్తే తెలంగాణ ప్రాంతం సిస్మిక్క్ జోన్ 2లో ఉంది. ఈ జోన్లో భూకంపాలు వచ్చి అవకాశాలు మూడు నుంచి తక్కువ తీవ్రతతో మొదలై4.0 నుంచి5.0 లో అధికంగా ఉంటుంది. 4.0 నుండి 4.9 వరకు తీవ్రత వలన ఇంట్లో వస్తువులు కదిలినట్టు శబ్దాలు వచ్చినట్లు గ్రహిస్తారు.తీవ్రత 5.0 నుంచి 5.9 మధ్యలో ఉంటే మెడరేట్ అంటారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు అత్యధిక తీవ్రత నమోదైన భూకంప కేంద్రం లోతులో ఉండటంతో ప్రభావం పెద్దగా లేదు కేంద్రం నుంచి సగటున 200 నుంచి 250 కిలోమీటర్లు దూరం వరకు కంపనాలు గుర్తించగలుగుతారు. బుధవారం వచ్చిన భూకంపంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇదే విధమైన అనుభవమే ఎదురైంది అని వివరించారు.

## యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కన్నేపల్లి శివ

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ డిసెంబర్ 5(షౌకత్ అలి):**




బూర్గంపహడ్ డివిజన్లో ఆయన పేరు చెప్తే తెలియని వారు అంటూ ఎవరు లేరు .తమ్మి అక్క అంటూ ఆయన పలుకురింపులు అందరూ దాసోహం కావాల్సిందే . కాంగ్రెస్ పార్టీ రక్షక కవచం మూడు రంగుల జెండా నీడలో కదిలే సైనికుడు అలుపెరుగని అసలు సిసలైన కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ రాజకీయ పయనం ఆయన సొంతం. ప్రజా సంక్షేమమే తన కర్తవ్యం గా ప్రజల సేవకుడిగా ముందుకు సాగే గుండె ధైర్యంకల వ్యక్తి గా కోట్లు కాదు కట్టుబాట్లు నమ్మకం విలువ ఆయన ఊపిరి . అందుకేనేమో ఆయన అంటే ఎందరికో అభిమానం ఆయనే కన్నెపల్లి సాంబశివరావు. యువత అందరూ ముద్దుగా పిలుచుకునే పేరు "శివ అన్న". ఎన్నో ఒడిదుడుకులు ఎదురైన పినపాక నియోజవర్గంలో పట్టిన కాంగ్రెస్ జెండా వదలకుండా నిస్వార్థ సేవతో కాంగ్రెస్ వాదిగా ఎందరో పెద్దల మన్ననలు పొందిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా వాటిని అంటుపెట్టుకొని ఉండి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న యువతకు అన్ని తానై పార్టీ నుండి యువత చేయి జారకుండా చూసుకున్నాడు. కోవిడ్ లాంటి కఠినమైన రోజుల్లో కూడా నేనున్నానని ప్రజలకి ఎన్నో సహాయ సహకారాలు అందించిన వ్యక్తి. వెనకడుగు వెయ్యకుండా పార్టీ కోసం ఎక్కడికైనా ఇందాకైనా పార్టీ జెండా ఎత్తిండు పార్టీ కోసం పాకులాడిండు. నలుగురికి సేవ చేయాలని నలుగురితో కలిసి నడవాలని పార్టీ కోసం స్టేషన్ మెట్లు ఎక్కాడు .పార్టీ మారాలని ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా అదరలేదు బెదరలేదు.

అందుకే నాయకుడిగా యువజన శ్రామికుడిగా ఎన్నికల బరిలో నిలబడినాడు. బూర్గంపహాడ్ యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మీ శివ .

## విల్లూరి భాస్కర్ రావు భక్తులకు ప్రసాదం పంపిణీ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి బురుజు పేట ప్రాంతంలో స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోరిన వెంటనే కొంగుబంగారమై వరాలు ఇచ్చిన మన సిరులిచ్చే కనకమహాలక్ష్మి అమ్మవారి మొదటి గురువారం సందర్భంగా ఎస్ కె ఎం ఆల్ హార్డ్వేర్ అండ్ ప్లైవుడ్ హెూల్ సేల్ మర్చంట్ అధినేత చరకం మనీ సత్యనారాయణ దంపతులు ఏర్పాటుచేసిన ప్రసాద వితరణ కార్యక్రమానికి 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగినది కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగినది.

## ఆటో యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో 7వ తేదీన ఆటోలు బందు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 05,**బూర్గంపాడు మండలంలో తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటోలు నడిపే కార్మికులు స్వచ్ఛంగా డిసెంబర్ 07 తారీఖున ఆటోలు బందు కు పిలుపునివ్వడం తో బూర్గంపాడు మండలంలో ఉన్నటువంటి ఆటో యూనియన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతి ఆటో జేఏసీ పిలుపు మేరకు ఆటోలు 7 తారీఖున బంద్ చేయాలని పిలుపునిచ్చిన బూర్గంపాడు ఆటో యూనియన్ అధ్యక్షులు.. బూర్గంపాడు ఆటో యూనియన్ అధ్యక్షులు సాధిక్ పాష, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం అధ్యక్షులు శ్రీను, క్రాస్ రోడ్ అధ్యక్షులు సాంబ, ఇర వెండి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం అధ్యక్షులు వెంకన్న, మొరంపల్లి బంజర అధ్యక్షులు పవన్, సార పాక గాంధీనగర్ అధ్యక్షులు జానీ, నరసింహారావు, సారపాక టౌన్ అధ్యక్షులు సయ్యద్ టిప్పు సుల్తాన్, ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ఆటోల కు బందుకు పిలుపునివ్వగా ముఖ్య అతితులుగా పాల్గొన్న జేఏసీ భద్రాచలం, బూర్గంపాడు, అధ్యక్షులు అమీర్ పాష, బూర్గంపాడు మండల అధ్యక్షులు ఎమ్మెస్ కే. అబ్దుల్లా, మండల వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ టిప్పు సుల్తాన్, మండల ప్రధాన కార్యదర్శి సాధిక్ పాష, మరియు బూర్గంపాడు మండలంలో ఉన్న తొమ్మిది అడ్డాల యూనియన్ సభ్యులు ఆటో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

- ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి
- ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 5,**గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు సీఎం కప్ ను 36 క్రీడాంశాల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహిస్తామన్నారని పినపాక ఎంఈఓ నాగయ్య తెలిపారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో, గ్రామపంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య లు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 7 నుంచి సీఎం కప్ జరుగుతుందన్నారన్నారు.

ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల, పురపాలిక, 16 నుంచి 21 వరకు జిల్లా, డిసెంబరు 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకంతోపాటు వ్యక్తిగత విభాగంలో రూ.20 వేలు, బృందానికి రూ.లక్ష, ద్వితీయ స్థాన పొందిన వారికి వెండి పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.15 వేలు, బృందానికి రూ.75 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి కాంస్య పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.10 వేలు, బృందానికి రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సీఎం కప్



క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు %ఌఌ.ఎఎఌబజూ2024.ఁవశ్రీఖఅస్త్రుఖు. స్త్రశీజ. అఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ, మండల, పురపాలిక స్థాయిల్లో అథ్లెటిక్స్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, యోగా ఉంటాయని, జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, ఫుట్బాల్, వాలీబాల్, ఖో-ఖో, యోగా, చెస్, బేస్బాల్, కిక్బాక్సింగ్, సైక్లింగ్, వుషూ, జూడో, స్నూకర్ క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పీడీ లను,పిఈటి లను, గ్రామపంచాయతీ సెక్రటరీలను, ఎంఈఓ,ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పిడి వీరన్న, గ్రామపంచాయతీ సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి......!



- సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి....
- ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ కి వినతి పత్రం అందించిన సిఐటియు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 05,** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పని చేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ , అంజలి, కుమారి, మమత, బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెలిమినేటి సురేష్ - మూడవసారి ఎన్నిక

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 5.** వలిగొండ మండలం:- అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్.. గత రెండు నెలల కింద తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడోసారి ఎన్నిక కావడం జరిగింది. తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.. రాష్ట్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్లో కీలకపాత్ర ను పోషించి వెలిమినేటి సురేష్ తనదైన ముద్రను గత పది సంవత్సరాలుగా కష్టపడి పార్టీకి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి ,అఖిల భారతీయ యువజన కాంగ్రెస్ మరియు కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలు మరియు



%ౕజ% ఇచ్చిన కార్యక్రమాలు,ప్రతి ఒక్క కార్యక్రమం చేస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు గాని పార్లమెంట్ ఇన్చార్జులు గా పనిచేసి తన బాధ్యత నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా ఎగురని కాంగ్రెస్ పార్టీ జెండాను యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో జెండా ఎగురవేసి గెలుపులో తను కీలక పాత్ర పోషించి భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా మండల స్థాయి నుండి అంచెలు అంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎన్నిక కావడం , తనకు సంతోషంగా ఉందని తెలియజేశారు.. ఈ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు..

## రెండు కాళ్ళు కోల్పోయి వికలాంగుడి కి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన విష్ణు కుమార్ రాజు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** కష్టంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండే మంచి మనసున్న మనిషి గా మరోసారి రుజువు చేసుకున్న ఉత్తర నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, రోడ్డు పై దీన స్థితిలో రెండు కాళ్ళు కోల్పోయి, ఉన్న వికలాంగుడిని చూసి, కార్ ఆపించి, వికలాంగుడి పరిస్థితి, అతను కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకుని,చలించిన విష్ణు, వెంటనే సత్వరం అతనికి లెటర్ తయారుచేయించి న్యాయం చేస్తానని, హామీ ఇచ్చి,అక్కడ నుండి కదిలారు.

## రౌండ్ టేబుల్ ఇండియా డబ్ల్యు ఆర్ ఆర్ టీ 356 ఆర్థిక సహకారంతో కొండ గుడి భక్తులకు మహా అన్నదానం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** పత్రికా సమావేశంలో ఆంధ్ర ,తెలంగాణ( ఉమ్మడి రాష్ట్రాల) రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సూద్ అహ్మద్, డిసెంబర్ 8వ తేదీ, ఆదివారం మేరీ మాత ఉత్సవాలు సందర్భంగా, దూర ప్రాంతాల నుండి కొండ గుడికి వచ్చిన భక్తులకు రౌండ్ టేబుల్ ఇండియా డబ్ల్యూ ఆర్ ఆర్ టీ 356 మద్దతుతో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఈ అన్నదానాన్ని కొండ గుడికి వచ్చిన భక్తులందరూ వినియోగించుకోవాలని పత్రికా ముఖంగా తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పలు రకాల సేవా కార్యక్రమాలు, ప్రతిరోజు నిత్య అన్నదానాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థ వారికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు ఎస్ . అప్పారావు తెలియజేశారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండండి-సీఐ రేవతమ్మ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** చెట్టుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం సంకల్పం పేరుతో పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. మాదక ద్రవ్యాలు వద్దు – ఆరోగ్యం ముద్దు అనే అంశం మీద రూరల్ సిఐ రేవతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరం గా ఉండాలన్నారు. సమాజంలో మాదకద్రవ్యాల వల్ల యువతరం పాడైపోతుందని చిన్న వయసు నుంచి విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు తెలుసుకోవాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలు అయితే వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా మామూలు మనుషులు చేయవచ్చునని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు ఎలా నాశనం అవుతాయో సిఐ వివరించారు. విద్యార్థులు డ్రగ్స్ తీసుకోకుండా చదువు మీద దృష్టి పెట్టి మంచి భవిష్యత్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గంజాయి కి సంబంధిన సమాచారం తెలిస్తే పోలీస్ వారికి 9392918196 నెంబర్ కు ఫోన్ కాల్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని.

- వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం.
- అస్తవ్యస్థంగా ఉన్న రికార్డుల నిర్వహణ పై అసంతృప్తి.
- ప్రభుత్వ వైద్యవ్యవస్థ ను భ్రష్టు పట్టిస్తే కఠినచర్యలు తప్పవు.
- వైద్య సిబ్బంది పనితీరు పై విచారణ కి ఆదేశిస్తా.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 05,**కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటు ను మందలించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేది లేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్య శాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక దృష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువచేసే విధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

# రావాడ గ్రామం లో 35 లక్షలు సీసీ రోడ్డు కు శంఖు స్థాపన చేసిన కూటమి నాయకులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 05 :** రావాడ గ్రామ పంచాయతీ లో ఎన్టీఆర్ కాలనీ కి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ద్వారా ఎంజైరేగ్స్ గ్రాంట్ ద్వారా 35 లక్షలు సీసీ రోడ్డు కు శంఖు స్థాపన చేసిన కూటమి నాయకులు మోటూరు సన్యాసి నాయుడు ( సర్పంచ్ ) మరియు వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సారిపల్లి జోగి నాయుడు ( ఎక్స్ ఎంపీటీసీ ), మోటూరు సూరిబాబు, పొలవరపు సంజీవ రావు, మామిడి మురళీ, దొప్ప ముసిలి నాయుడు, ద్వరపు రెడ్డి లింగ రాజు, మరిసా శ్రీను, పల్లా నాగేష్, శీరా నాగేష్, కర్రి శ్రీనివాస్( లైన్ మన్), శిరీష (పంచాయతీ ఇంజినీరింగ్ అధికారి) మరియు గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నారు.

# చీకటిమల్ల రాములు పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు200 మంది అయ్యప్ప స్వాములకు మండల కేంద్రంలోని చీకటిమల రాములు పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీకటిమల్ల రాములు సౌజన్యంతో.

చీకటిమల్ల హరిబాబు కుటుంబ సభ్యులు పాల్గొని అయ్యప్ప స్వాములకు గురుస్వామి మురళి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదన కార్యక్రమం నిర్వహించినారు.

యేల్లంకి మురళి గురు స్వామి ఆధ్వర్యంలో చీకటిమల్ల హరిబాబు ను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. .

# క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

- ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి
- ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య



**సి కే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 5,**గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు సీఎం కప్ ను 36 క్రీడాంశాల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహిస్తామన్నారని పినపాక ఎంఈఓ నాగయ్య తెలిపారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో, గ్రామపంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్య లు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 7 నుంచి సీఎం కప్ జరుగుతుందన్నారన్నారు.

ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల, పురపాలిక, 16 నుంచి 21 వరకు జిల్లా, డిసెంబరు 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకంతోపాటు వ్యక్తిగత విభాగంలో రూ.20 వేలు, బృందానికి రూ.లక్ష, ద్వితీయ స్థాన పొందిన వారికి వెండి పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.15 వేలు, బృందానికి రూ.75 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి కాంస్య పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.10 వేలు, బృందానికి రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు %ఒఒఒ.ఎఎఒబజూ2024.‾వశ్రీఖఅస్త్రుఖఋ. స్త్రశీజ. అఅ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ, మండల, పురపాలిక స్థాయుల్లో అథ్లెటిక్స్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, యోగా ఉంటాయని, జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, ఫుట్బాల్, వాలీబాల్, ఖో-ఖో, యోగా, చెస్, బేస్బాల్, కిక్బాక్సింగ్, సైక్లింగ్, వుషూ, జూడో, స్నూకర్ క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పీడీ లను,పిఈటి లను, గ్రామపంచాయతీ సెక్రటరీలను, ఎంఈఓ,ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పిడి వీరన్న, గ్రామపంచాయతీ సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హరీష్‌రావు అరెస్ట్ కరెక్ట్ కాదు... అక్రమ అరెస్ట్‌లు ఆపాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 5,**ప్రభుత్వ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును అరెస్ట్ చేయడం అక్రమమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తరుచూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో అధికారంలో ఉంది కదా అని పార్టీ నాయకులను కక్షపూరితంగా అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులపై పోలీసులు అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల కోసం ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం తట్టుకోలేక అక్రమ కేసులు పెట్టిస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ది చెప్తారన్నారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కోలేటి భవానీ శంకర్, పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మండల నాయకులు సాగిరాజు బుల్లిబాబు, ముక్కు వెంకటేశ్వరెడ్డి, కామేశ్వరరావు, షేక్ జాంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య కి వినతి.



- "ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.."
- "జూనియర్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని వినతిపత్రం అందజేత."
- " స్వచ్ఛందంగా పని చేస్తున్న వారిని గెస్ట్ లెక్చర్స్ గా కొనసాగించాలి.."

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**త్వరలోనే అధ్యాపకులను నియమిస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ ..కృష్ణ ఆదిత్య..వెంకటాపురం మండలం లోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోధనా అధ్యాపకులు లేక మారుమూల ఏజెన్సీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. బోధనా ధ్యాపకులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ని హైదరాబాద్ లోని తన కార్యాలయం లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మీడియా కు తెలిపారు. దేశానికీ స్వాతంత్రం వచ్చిన సుమారు 75 ఏళ్ల తర్వాత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కానీ కళాశాలలో చదువుతున్న వందమంది విద్యార్థులకు బోధించే వారు లేక నష్ట పోతున్నట్లు ఆయన కృష్ణ ఆదిత్యకు వివరించారు. నిరక్ష్య రాస్యత అధికంగా ఉన్న మారుమూల ఏజెన్సీ ప్రాంతం లో పాఠశాల విద్యతో పాటు, కళాశాల విద్యను ను కూడా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యను కోరినట్లు తెలిపారు. జూనియర్ కళాశాలకు నూతన భవనం కూడా మంజూరు చేయాలని మెమో రాండం లో పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల యొక్క అదనపు గదుల్లో కళాశాల నడుపుతున్నారని అన్నారు. నాలుగు గ్రూప్ ల విద్యార్థులను ఒకే రూమ్ లో కూర్చో పెట్టడం తో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు.ఏజెన్సీ మండలాల్లో ఉన్న జూనియర్ కళాశాలలను బాగు చేయాలని, వసతులు కల్పించాలని వినతిపత్రం లో కోరినట్లు తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతం లోని పాఠశాల, కళాశాల విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కృష్ణ ఆదిత్యను కోరినట్లు వివరించారు. నూతన కళాశాల లో వందమంది విద్యార్థులు బోధించే అధ్యాపకులు లేక నష్ట పోతుంటే అర్హత, అనుభవం కలిగిన స్థానికులు స్వచ్ఛందంగా విద్యార్థులకు బోధించినట్లు కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకెళ్లారు . వారి సేవా భావాన్ని గుర్తించి వారినే కళాశాలలో అతిథి అధ్యాపకులుగా నియమిస్తే వారికి న్యాయం జరుగుతుందని కృష్ణ ఆదిత్య ని, ప్రాంతీయ సంయుక్త డైక్టర్(ఆర్ జె డి )జయ సుధ ని ప్రత్యేకంగా కోరినట్లు తెలియ పర్చారు. అధ్యాపకులు లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం తో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు త్వరలోనే బోధన బోధనేతర సిబ్బందిని నియమిస్తామని, నూతన భవనం కూడా మంజూరు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య హామీ ఇచ్చారు. ఏజెన్సీ మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అధ్యాపకుల కొరత లేకుండా చూస్తామన్నారు. వసతుల కల్పన కూడా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంత కళాశాల విద్యను పటిష్టం చేసి బలోపేతం చేస్తామని తెలిపినట్లు నర్సింహా మూర్తి మీడియా కు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పులిశ ప్రేమ్ కుమార్, బాసని రమేష్, కోటేష్,పూనెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# సంఘవిద్రోహశక్తులకు సహకరించకండి - ఎస్సై తిరుపతిరావు



**సి కె న్యూస్, పినపాక, నియోజకవర్గం డిసెంబర్ 5,** అశ్వాపురం : డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సిఐ అశోక్ రెడ్డి సూచనల మేరకు అశ్వాపురం మండలంలోని సీతారాంపురం గ్రామం వద్ద ఎస్సై తిరుపతిరావు తన సిబ్బందితో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సంఘవిద్రోహుల కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు.

# అక్రమంగా విశాఖ నుంచి తరలిపోతున్న బియ్యాన్ని అరికట్టాలి

- మంత్రి నాదెండ్ల మనోహర్ కి వినతి పత్రం అందజేసిన కందుల



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** అక్రమంగా విశాఖ నుంచి తరలిపోతున్న అక్రమ రవాణాను అరికట్టాలని గంగవరం పోర్టులోకి వెళ్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి పంపించాలని,
ఇక్కడ గట్టి నిఘా పెట్టాలని
విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు విజ్ఞప్తి చేసారు.
గురువారం ఆయన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్ కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకోసం రాష్ట్రం సుమారుగా రూ.5,500 కోట్లతో బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు.దానికి ట్రాన్స్పోర్టు ఖర్చులు, వాహనాల ఖర్చులు ఇతరత్రా ఖర్చులతో కలపగా దాదాపు రూ.1,550 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు. నిరుపేదలకు ఇస్తున్నటువంటి బియ్యం ఉపయోగకరగా లేదని అన్నారు.ఈ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశానికి ఈ మాఫియా అమ్ముకుని కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటుందని పేర్కొన్నారు.
రూ.38 లకు కొనుగోలు చేస్తున్న ఈ బియ్యం బదులు కార్డుదారులకు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు వేస్తే వారికి నచ్చిన బియ్యాన్ని కొనుగోలు చేసుకుంటారని అన్నారు.దీని వల్ల
అలాగే రూ.1,550 కోట్ల రూపాయిల ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు.
దయచేసి అసెంబ్లీలో తీర్మాణం చేసి ఈ అవకాశం ప్రజలకు కల్పిస్తే బాగుంటుందని కందుల సూచించారు.

# ఘనంగా వంగాల బాల నరసింహ 14. వర్ధంతి వేడుకలు .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలికాల్వ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వంగాల బాల నరసింహ గౌడ్ 14వ వర్ధంతి వేడుకలను గురువారం వంగాల వాసుదేవ్ గౌడ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం శ్రమించేవాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగాల బిక్షపతి గౌడ్ మద్దెల సందీప్ గౌడ్ బందెల రమేష్ నాయకులు రేగు మల్లేష్ రామస్వామి గౌడ్ నారాయణ గౌడ్ రాములు రమేష్ గ్రామ ప్రజలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన ముద్దసాని కిరణ్ రెడ్డి



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు.డిసెంబర్ 05
వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో శ్యామల నరసింహ మరణించినారు వారి కుంటుంబానికి శ్రీ మచ్చ గిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, విష్ణు చారి, జక్క శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శేఖర్ రెడ్డి, మచ్చేందర్ నరేష్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ మండల పరిధిలోని గ్రామాలలో ప్రజాపాలన కళాయాత్ర.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 5.
జాపాలన ప్రజా విజయోత్సవాలు -20 24 లో భాగంగా గౌరవ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ . ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ . ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజా పాలన కళాయాత్ర చేపట్టడం జరిగింద ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు,పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలోని వలిగొండ మండలం టేకుల సోమవారం, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక , గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీం లీడర్ మా పల్లె శంకర్,రాచకొండ రంగన్న, పాశం రాములు, గుండెల లింగస్వామి, బోనాలు నరేందర్, మైసొల్ల సురేష్, యాటసంధ్య, పరంజ్యోతి , జగత్ జ్యోతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కరీంనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విహార యాత్ర



డిసెంబర్ 06 (సి కె న్యూస్) చేగుంట : చేగుంట కరీంనగర్ జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు పండ్లు స్నాక్స్ పంపిణీ చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్:
జెడ్ పి హెచ్ ఎస్ కరీంనగర్ నుండి విద్యార్థిని విద్యార్థులు విజ్ఞాన విహార యాత్ర. వెళ్ళిన సందర్భంగా విద్యార్థులకు మాజీ మార్కెట్. కమిటి చైర్మెన్ రాజనకు ప్రవీణ్ కుమార్ అరటిపండ్లు,స్నాక్స్ వితరణ చేయటం జరిగింది .ఇందుకు పాఠశాల హెచ్ఎం గంగారామ్ మరియు గ్రామ ప్రజలు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెంటాగౌడ్, జగన్ లాల్, జితేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయురాలు, సంధ్యారాణి, వాణి, తదితరులు పాల్గొన్నారు

# 8న జర్నలిస్టుల వన సమారాధన

● వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వాహన



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 : నగరములోని శివాజీపార్కులో డిసెంబర్ 8న ఆదివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన్ అద్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు లు తెలిపారు. గురువారం పౌరగ్రంథాలయంలో ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియమ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల వన సమారాధన నిర్వహిస్తున్నామని ఈ సారి కూడా ఆదివారం ఉదయం నుంచి అల్పాహారంతో ప్రారంభమై మౌనిక కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీడిప్ కొనసాగుతాయన్నారు. మధ్యాహ్నం విందు భోజనం అనంతరం ఇతర కార్యక్రమాలతో ముగుస్తాయన్నారు. ఇందుకు సంబంధించి తమ కార్యవర్గం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, ఇరోతి ఈశ్వరరావు, మధన్, స్మాల్ అండ్ మిడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్, కె.శ్రీనివాసరావు, అర్బన్ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దవళేశ్వరం రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రామకృష్ణ, ఆయా కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# రామాలయం జట్టు పై ఘన విజయం సాధించిన భద్రాచలం మీడియా జట్టు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 05..భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం రామాలయం మరియు భద్రాచలం మీడియా జట్లకు మధ్య జరిగిన మ్యాచ్ లో మీడియా జట్టు అత్యధిక పరుగుల తేడాతో రామాలయం జట్టు పై ఘన విజయం సాధించింది.మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ యెంచుకున్నా మీడియా జట్టు నిర్ణీత 10 ఓవర్లు ముగిసే సరికి కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయాయి 174 పరుగుల భారీ స్కోర్ సాధించింది.. అనంతర%శీ% బ్యాటింగ్ కి దిగిన రామాలయం జట్టు లక్ష్య చేధన లో తడబాటుకు గురై 10 ఓవర్లలో కేవలం 103 పరుగులు మాత్రమే సాధించి ఘోర పరాభవం సవి చూసింది.. ధీంతో భద్రాచలం మీడియా జట్టు 70 పరుగుల భారీ అధిక్యం తో గెలిచి సెమిస్ బెర్త్ కరారు చేసుకుంది.ఇక మ్యాచ్ లో కేవలం 22 బంతుల్లో 53 పరుగులు చేయడమే కాకుండ బౌలింగ్ లోను తన నైపుణ్యాన్ని చాటిన అన్వేష్ రెడ్డి కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ధక్కింది.ఈ సందర్భంగా జట్టు విజయం లో కీలక పాత్ర పోశించిన సభ్యులను అభినందించిన సీనియర్ రిపోర్టర్లు అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, మొగపు ఆనంద్,సలీం మరియు బంధు కిరణ్..

# దుబ్బాక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులకు

మండల్ యూత్ అధ్యక్షులకు
శాలువాతో సత్కరించిన బోనాల కాంగ్రెస్ కమిటీ





డిసెంబర్ 06 (సీ కే న్యూస్)చేగుంట : చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రాష్ట్ర యూత్ ఎలక్షన్ గత నాలుగు నెలల క్రితం ఎన్నికల నిర్వహించారు, దుబ్బాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులుగా నామినేషన్ వేసిన, వడియారం గ్రామంలో చెందిన, సయ్యద్ హుస్సామ్ మొద్దిన్. బుధవారం ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా నియమితులయ్యారు, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా మోహన్ నాయక్ విజయం సాధించారు,నాడు చేగుంట ఆర్ ఎన్ డి గెస్ట్ హౌస్ లో, బోనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ,
దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి హుస్సేన్ అన్నకి అలాగే చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి మోహన్ కి బోనాల కాంగ్రెస్ కార్యకర్తలు శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్, బాల్ రెడ్డి, బోనాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, రమేష్, ఉపాధ్యక్షుడు సంతోష్, యువజన నాయకులు సంతోష్ యాదవ్, మద్దూరి రాజు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ని కలిసిన మాజీ ఎమ్మెల్సీ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సభావత్ రాములు నాయక్

సీ కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి ని ఢిల్లీ ఏఐసీసీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావత్ రాములు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి బంజారా జాతి సమస్యలను వారికి వివరించి ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ధర్నా కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.
అలాగే బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభవతి రాములు నాయక్ మాట్లాడుతూ బంజారా భాష ఎంతో చారిత్రాత్మ అయినదని బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషగా గుర్తించాలని అలాగే బంజారాల ఆరాధ్య దైవం హాతిరాం బావాజీ మట్టం భూములు దేశవ్యాప్తంగా ఉన్నాయి వాటికి రక్షణ కల్పించాలని అలాగే సన్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని అదేవిధంగా లక్కీ షాప్ బంజారా ఎంతో చారిత్రాత్మకమైన వీరుడి యొక్క విగ్రహాన్ని పూర్వం బంజారాలను ఢిల్లీలోని పార్లమెంట్ స్థలంలో నివసించడం జరిగింది కావున పార్లమెంట్ లోపల లక్కీష బంజారా విగ్రహం



ఏర్పాటు చేయాలని అదేవిధంగా అదేవిధంగా బంజారాల గురువు బాల బ్రహ్మచారి తపస్వి శ్రీ రామరావ్ మహారాజ్ కి భారతరత్న ప్రకటించాలని కోరుతూ ప్రధానమంత్రి కార్యాలయం హోం శాఖ కార్యాలయం అలాగే టూరిజం వివిధ కేంద్రమంత్రి వర్గానికి సంబంధించిన కార్యాలయంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యొక్క డిమాండ్లను మెమరీండంగా వారికి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు అమర్ సింగ్ పవార్ డాక్టర్ శంకర్ నాయక్ గిరిజన శక్తి జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్షలు




సి కె న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో %ఋూా% అధినాయకులు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన %దీజ,ూజ, ూ ఙ జుదీజ% ప్రజలకు "విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు"సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు మరియు మండల కేంద్రాల్లోని %వీ=ూ% లకు వినతిపత్రాలు అందించిన పిదప ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టింది.. మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి దీక్షను నాధుని సత్యనారాయణ చంద్రగిరి శంకర్లు చిను ప్రారంభించారు ధర్మ సమాజ్ పార్టీ ప్రధానమైన డిమాండ్లు: 1.ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి మరియు ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూల్ మరియు కాలేజ్ ని నిర్మించాలి. 2.ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించాలి. 3.ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవ ప్రదమైన పనిని కల్పించాలి. 4.అర్హులైన వారి అందరికీ సాగునీటి సౌకర్యం తో ఒక ఎకరం వ్యవసాయ భూమి ని ఇవ్వాలి. 5.అర్హులైన వారి అందరికి 200గజాల స్థలంతో4గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి అని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు ఈ కార్యక్రమం లో %ఋూా% జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి
ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ జిల్లా కోశాధికారి
శీలపాక నాగరాజ్ జిల్లా నాయకులు పుల్ల అశోక్ దూడపాక రాజు పంగ మహేష్ దూడపాక శ్రీకృష్ణ పుల్ల తిరుపతయ్య పాల్గొన్నారు...

## పాకాల కొత్తగుడ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి



"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"
ములుగు జిల్లా యువజన నాయకుడు పలు కార్యక్రమంలో భాగంగా జన్మదిన వేడుకలకు హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సూర్య అన్న వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ సూచనమేరకు....బీ ములుగు నియోజకవర్గం పాకాల కొత్తగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి కుమారుడి మొదటి జన్మదిన వేడుకలకు హాజరైన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సూర్య అన్న మరియు వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ..... ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి,మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, ఏటూరు నాగారం మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్,
కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నగేష్,తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్,ములుగు మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు,వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...

# గోపాలపట్నంలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** ప్రభుత్వ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు గోపాలపట్నంలో పునః ప్రారంభమైన ఎస్ ఆర్ షాపింగ్ మాలు ప్రారంభించారు ఎస్ఆర్ కల్యాణమండపం హీరో అబ్బవరపు కిరణ్ క్యాష్ కౌంటర్ ను ప్రారంభించి కొమనుగోలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతు రెండు దశాబ్దాల క్రితం ఎస్ ఆర్ షాపింగ్ మాల్ గోపాలపట్నంలో ప్రారంభమయ్యిందని అది నేడు 13 బ్రాచిలుగా ఉన్నత శిఖరాలనందుకుందన్నారు చైర్మన్ గోపినాథ్ రెడ్డి కృసి మేనేంజింగ్ డైక్టర్ల కృషి ఎంతో ఉందన్నారు గోపాలపట్నం వస్త్ర ప్రపంచంలోను అలాగే బంగారు వ్యాపారంలో ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకంలో దూసుకు పోతుందన్నారు ఇన్నాల్లు ఏ కరీదైన వస్తువులు కావాలన్న టౌన్ వెల్లాలనేవారని నేడు ఎక్కడికీ ఎవరూ వెల్లకుండా అన్నీ ఇక్కడే దొరుకుతున్నాయన్నారు ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నాకు ఆనందంగా ఉందని ఇంకా మెరుగైన చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపార సంస్థలు వచ్చి మరిఃత ఉపాది అవకాశాలు కల్పించాలన్నారు అలాగే ఎస్ ఆర్ షాపింగ్ మాల్స్ మరిన్ని బ్రాంచిలు ప్రారంభించాలని కోరారు కిరన్ అబ్బవరపు మాట్లాడుతూ కల్యాణీ ఇప్పుడు ఎస్ ఆర్ షాపింగ్ మాల్ గా మారిందని గోపాలపట్నం ప్రజలు



ఎంతగానో ఆదరించారని దీనికి కారణం కష్టమర్ల కు అనుగునంగా సరసమైన ధరలతో పాటు కొత్తకొత్త డిజైన్లు అందివ్వడమేనన్నారు చైర్మన్ గోపినాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఇతర డైరక్టర్లు ఎంతోకష్టపడి రాష్ట్ర లోనే ఎస్ ఆర్ షాపింగ్ మాల్స్ ను తయారు చేసి ఎంతో మందికి ఉపాది చూపడం గర్వకారణంగా ఉందన్నారు. నాలాగే వీరుకూడా కష్టాలకు బయపడకుండా ముందుకెళ్లారని వీరిని ఆదర్శ్ ం గా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో రామురెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు అనంతరం వేలాదిగా తరలివచ్చిన కష్టమర్లకు ఆఫర్లతో వస్త్రాలందచేశారు.

# అనుకున్న లక్ష్యాన్ని సాధించిన అర్జున్..!



**తల్లాడ (డిసెంబర్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చాపలమడుగు కృష్ణార్జున్ జైలు వార్డెన్ నియమక జరిగింది 9 నెలలు శిక్షణ పొందరు అనంతరం గురువారం హైదరాబాదు చంచలగూడలో విధుల నిమిత్తం ఉన్నత అధికారులప్లేస్మెంట్ వరంగల్ ఇచ్చారు

తను అనుకున్న ఉద్యోగాన్ని పొందటానికి సంకల్ప బలంతో కృషిచేసి సాధించారు గతంలో మూడు దఫాలు ఒక్కొక్క మార్కులు పోయినప్పటికీ, దీక్ష పట్టుదలతో లక్ష్యం నీ చేదించారు గత 10 సంవత్సరాలు భార్య పిల్లలు పోషిస్తూ సంసారం ద్వారా ఉన్నప్పటికీ జైలు వార్డెన్ ఉద్యోగాన్ని పొందటం గర్వకారమని గ్రామస్తులు కృష్ణార్జున కు అభినందనలు తెలియజేశారు తల్లిదండ్రులు చాపలమడుగు దేవదనం, తిరుపతమ్మ నిరుపేద కూలీలైనప్పటికీ కొడుకుని చదివించినందుకు ఆశయాన్ని నిలబెట్టినందుకు తల్లిదండ్రులు ఎంతో పుత్రోత్సాహంతో ఉన్నారు ఈ సందర్భంగా కృష్ణార్జున మాట్లాడుతూ మా, అమ్మ నాన్న కష్టానికి ఫలితం సాధించాలని ఆశయంతోనే ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది అన్నారు


# బొమ్మ గీస్తే ఫీదా అవ్వాల్సిందే ఆర్ట్ బై జాను






## థింక్ డిఫరెంట్ అంటే ఇదేనేమో!

**సి కె న్యూస్ ప్రతినిధి:**సాధారణంగా చిత్రకారులంటే పెన్సిల్ ,ఆయిల్ పేస్టిల్స్ తో తమ ఊహలకు రంగులద్ది సరికొత్త చిత్రాన్ని ఆవిష్కరిస్తారు. కానీ ఓ యువతి మాత్రం చాలా డిఫరెంట్ ఏకంగా రక్తం తో బొమ్మలు గీస్తూ వారెవా అనిపించుకుంటుంది. బాపట్ల జిల్లా, అద్దంకి మండలం, గుర్రం వారి పాలెం గ్రామంలో గుర్రం ఝాన్సీ రాణి నివసించేవారు, బాల్యం నుంచి బొమ్మలు తనకు వేయటం ఇష్టమని, అలాగే వారి తల్లిదండ్రులు కూడా తనను ఒక మంచి ఆర్టిస్టుగా చూడాలని చాలా ప్రోత్సహించేవారు. అదే ఊరిలో ఇంటర్మీడియట్ వరకు చదివారు. తరువాత పెండ్లి చేసుకొని అద్దంకి వెళ్లారు అయినా మాత్రం తను బొమ్మలు వేయటం ఆపలేదు, భర్త సహాయంతో డిగ్రీ పూర్తి చేశారు, అలాగే టీటీసి డ్రాయింగ్ పూర్తీ చేశారు. ఇప్పటివరకు చాలా మంది పెన్సిల్ మరియు ఆయిల్ పేస్టిల్స్ తో వేశారు కానీ, రక్తం తో



ఎవరు వేయలేదని కొంచెం డిఫరెంట్ గా ఉంటుందని, అలాగే గిఫ్ట్ ఇవ్వాలన్నా, ఎవరినైనా సంతోష పెట్టాలన్న ఇలా రక్తం తో డ్రాయింగ్ చాలా మంది ఇష్టపడతారని. ఇప్పటి వరకూ సంస్కృతి, క్రికెట్ , సినిమా, రాజకీయ నాయకులు, పల్లెటూరు అందాలు అలాగే చాలా రకాల బొమ్మలు వేశారు. అలాగే సినిమా హీరో, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు అభిమానులు తన చేతుల మీద డ్రాయింగ్ తీసుకున్నారు. ఈ రోజుల్లో చాలా మందికి ఇన్స్పిరేషన్ గా మారారు.






# త్రివేణి ని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ డిసెంబర్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలం బస్వాపురం గ్రామానికి చెందిన కొండపల్లి శ్రీనివాసరావు - లక్ష్మీ దంపతుల కుమార్తె వివాహ శుభ కార్యక్రమానికి హాజరై వధువు త్రివేణి ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వదించారు ..

వీరితోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు దిరిశాల ప్రమీల - దాసురావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, తదితరులున్నారు

# ముఖ్యమంత్రి పర్యటన మార్గాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు మొదలైన పనులు పూర్తి చేసి రోడ్లను, పరిసర ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దాలని జివిఎంసి కమిషనర్ పి. సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయాణించే విశాఖ ఎయిర్ పోర్ట్, కాకాని నగర్, ఎన్.ఏ.డి., తాటిచెట్లపాలెం, న్యూ కాలనీ, తెలుగు తల్లి ఫ్లైఓవర్, రాంనగర్ లోని తెలు గుదేశం పార్టీ కార్యాలయం, నొవోటల్, వి.ఎం.ఆర్.డి.ఎ. కార్యాలయం తదితర ప్రాంతాలలో జివిఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారంరాత్రి విచ్చేస్తున్న సందర్భంగా నగరంలో పారిశుద్ధ్యం, విద్యుత్తు, గ్రీనరీ మొదలైన ఏర్పాట్లను జివిఎంసి పూర్తి చేసిందన్నారు. అలాగే ఎయిర్ 1. పోర్టు వద్ద సెరిమోనియల్ లాంచ్ పరిశీలించి అక్కడ తాగునీరు, పారిశు ద్ధ్యం, ఎలక్ట్రిసిటీ మొదలైన మౌలిక సదుపాయాలన్నీ పరిశీలించి, జోనల్ కమిషనరు నిరంతరం పర్యవేక్షించాలనిఆదేశించారు. ముఖ్యమంత్రి పర్య టించే మార్గంలో విద్యుత్వెలుగులు పూర్తిస్థాయిలో వెలిగేలా చూడాలని పర్యవేక్షక ఇంజనీర్ ను ఆదేశించారు. నేషనల్ హైవేలో కాకానినగర్ నుండి రోడ్డుమార్గంలో ఉన్నచెట్ల కొమ్మలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఎక్కువ విద్యుత్ కాంతి ఉండేలా చెట్లకొమ్మలను తొలగించాలని డి.డి.హెచ్. దామో దరావును ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రక్కనున్న వ్యర్థాలను తొలగించడం తోపాటు కాలువలను శు భ్రపరచాలని జివిఎంసి ప్రధాన వైద్యాధికారి నరేష్కుమార్ను ఆదేశించారు. నగరంలో ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో పశుసంచారణ లేకుండా చూడాలని సిటీ పశు వైద్యాధికారి డాక్టర్ కిషోర్కుమార్ను ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి



పర్య వేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, పి.వి.వి. సత్యనారాయణరాజు, జోనల్ కమిషనర్లు బి.రాము, హేమావతి, సహాయ వైద్యాధికారులు సునీల్ కుమార్, డాక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణను

# సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..



**తల్లాడ, డిసెంబర్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** రాష్ట్ర చేనేత హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాయుడు సత్యనారాయణను కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి సన్మానించారు. సత్తుపల్లి పర్యటన ముగించుకొని తల్లాడకు వచ్చిన ఆయనను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం నూతన వధువు పసుమర్తి సుమలతకు ఆయన అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వ్యాపారవేత్తలు జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు నవీన్, జవాజి చిన్న నగేష్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా...

- **యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాట్టేటి. బ్రహ్మారెడ్డి**



**ఖమ్మం తల్లాడ డిసెంబర్ 5 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )**తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన పొట్టేటి బ్రహ్మ రెడ్డి అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో ఎన్నికల్లో యువజన పార్టీ అధ్యక్షుల కు పోటీ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి బ్రహ్మ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇందిరామ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా పథకాలను చేరవేస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు చేస్తానని ఆయన తెలిపారు. నా మీద ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకు ముగ్గురు మంత్రులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తుమ్మల నాగేశ్వరరావు కి జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంతో నమ్మకంతో నాపై ఓట్ల వేసి మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**సి.కె.న్యూస్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ (షౌకత్ అలి) డిసెంబర్ 5బీ బూర్గంపహడ్ మండల పరిధిలోని ఉప్పు శాఖ గ్రామ పంచాయతీ పరిధిలో , పంచాయతీ పనుల్లో పని చేస్తున్నా భూక్యా వెంకేటేష్ అనే వ్యక్తి ప్రమాద వశాత్తూ కరెంట్ షాక్ కు గురై మరణించటం జరిగినది. బూర్గంపహాడ్ ఎస్సై ప్రమాద సంఘటన గురించి గ్రామస్తుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు.

## ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులు మొక్కలు నాటుట..



**తల్లాడ డిసెంబర్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ తల్లాడ:**ప్రపంచ నేల దినోత్సవంలో భాగంగా ఎఫ్ఎంసి కంపెనీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం తల్లాడ మండలం ముద్దునూరు గ్రామంలో జడ్పిఎస్ పాఠశాల నందు రైతులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంసి టేడిటర్ మేనేజర్ సురేన్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని ఎఫ్ఎంసి ఉత్పత్తులను ఉపయోగించి మట్టిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఆచరణాత్మక చిట్కాలు. నేలను కొలవడం పర్యవేక్షించడం మరియు అవగాహన కల్పించడం లో మాకు సహకరించిన రైతులకు ఈ సందర్భంగా అందరూ ఆరోగ్యకరమైన నెలను మరియు పచ్చని పకృతి కొరకు కలిసి పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసి సిబ్బంది బాబు,బి.నరేష్,ఆర్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదు

- రెండు లక్షల రూపాయలు లోపు పూర్తి అనే ప్రభుత్వ ప్రకటన మోస పూరితం
- రైతు రుణమాఫీ పై నేటి నుంచి రైతు పోరు బాట
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:-** జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రక్రియ పూర్తి యినట్లు గా ప్రకటన చేయటం రైతులను మభ్య పెట్టేందుకు అని అన్నారు, ఖమ్మం డిసిసిబి పరిధిలో 80 వేల మందికి పైగా రైతుల రుణమాఫీ చేయకుండా పూర్తి ఎలా అవుతుంది అని అన్నారు , నవంబర్ 30 రైతు విజయోత్సవ సభ లో విడుదల చేసిన మూడు వేల కోట్ల రూపాయల్లో ఒక రూపాయి కూడా ఇంకా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయలేదు అన్నారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు కనీసం నాలుగు విడత రుణమాఫీ జాబితాలో పేర్ల వివరాలు కూడా రైతులకు చెప్పె పరిస్థితి లేదని అన్నారు.

ఆధార్ కార్డ్ బ్యాంకు ఎకౌంటు అనుసంధానం లో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతులు పేర్లు, ఆధార్ కార్డు లో ఉన్న పేరు సరిపోల్చ లేదని టెక్నికల్ సమస్యలు పేరుతో వేలాదిమంది రైతులు రుణమాఫీ చేయలేదు అన్నారు, బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదని అన్నారు . రుణమాఫీలో సమస్యలకు బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారుల తప్పిదం గా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పుకోవాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు, రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రైతు సర్వే, ఆందోళన వారం రోజులు పాటు కొనసాగిస్తాం అన్నారు. రైతులనుంచి వివరాలు సేకరణ పూర్తి చేసి పోరాటం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది, రైతులు పోరాటం లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చింది ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, ఎస్ కె మీరా,బిక్కసాని గంగాధర్ , వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణ వ్యయం, వివరాలేంటి..?

- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్రమంత్రి గడ్కరీ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న.. జాతీయ రహదారుల ప్రస్తుత నిర్మాణ పరిస్థితి ఏంటని.. కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల వివరాలు ఏంటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభ లో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. గురువారం ఈ మేరకు మాట్లాడగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా అవసరాల మేరకు.. పూర్తి స్థాయిలో రోడ్లు, జాతీయ రహదారుల నిర్మాణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహకారం తో పాటు కేంద్ర ప్రభుత్వం.. 2024-25 సంవత్సరము వరకు రూ. 4, 494కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రుద్రంపూర్ - భద్రాచలం సెక్షన్ పనులు, ఇంకా వివిధ ప్రాంతాల్లో.. హైదరాబాద్-భూపాలపట్టణం రహదారి పనులు, మహబూబ్ నగర్ - చించోలి రహదారి విస్తరణ పనులు.. తిరుమలగిరి -

# ప్రజా పాలనలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తం

**ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు**

**మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం**

**అక్రమ అరెస్టులను ఆపకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 5:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాట అనంతరం కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి ఎన్నో గొప్ప పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు, ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావును అరెస్ట్ చేయడం దురదృష్టకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని అవలంబిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని, అధికార దాహంతో కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడం రాజకీయ ధర్మం కాదని విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని చెప్పారు. అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి హరీష్ రావును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావుకు మద్దతుగా యావత్ తెలంగాణ ప్రజానీకం ఉంది అనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ



**-అరెస్టును ఖండించిన... తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి. టిఆర్ఎస్ యువనాయకులు జి విజయ్ కుమార్**


**సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 5:** టిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలను అరెస్టు చేయడం పైన టిఆర్ఎస్ నాయకులడు విజయ్ కుమార్ మాట్లాడుతూ...ఒక యువ ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు గారిని అరెస్టు చెయడం అప్రజాస్వామికం.అధికారము ఎవరికి శాశ్వతం కదూ ,ప్రజ స్వామ్యంలో ఒక ఎమ్మెల్యే ఫోన్ ట్యాపింగ్ చెయడం దురదుష్టకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పైన దృష్టి పెట్టాలి కాని పాలన చేతగాక ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చెయడం అప్రజాస్వామికం .మీ అరెస్టులకు బెదిరింపులకు బిఆర్ ఎస్ పార్టీ బయపడదు అని హెచ్చరించారు. మీరు ఇచ్చిన హమీలు నెరవేరేవరకు ప్రజ క్షేత్రంలో అడుగుతూనే ఉంటం అరెస్టు చేసినా మా నాయకులను వెంటనె విడుదల చెయాలి, రాష్ట్ర బిఆర్ ఎస్ కార్యకర్తలు మొత్తం మా నాయకుల కోసం పోరాటం చేస్తారు మీ హమీలు అమలు చేయించే క్రమంలో జైల్ కి ఐన పోవడానికి సిద్ధం అని అన్నారు..

# నవాబ్ నవాజ్ దమ్ బిర్యాని ప్రారంభించిన ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్



**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం డిసెంబర్ 5:-** స్థానిక సరిత క్లినిక్ సెంటర్లోని నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని గురువారం నాడు ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ ప్రారంభానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, ఎండి హుస్సేన్ ఖమ్మం జిల్లా యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ మరియు సుల్తాన్ కుమారుడు ఆఫ్టర్ నూన్ సుల్తాన్ పాల్గొన్నారు నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని యాజమాన్యులు పోయింది సయ్యద్ యాకూబలి ఎన్ ఎస్ సి ఐ జిల్లా నాయకులు సయ్యద్ ఆసిఫ్ అలీ సయ్యద్ ఆఫ్రిద్ అలీ పాల్గొన్నారు ఈ సందర్భంగా యూనిట్ సుల్తాన్ మాట్లాడుతూ నవాజ్ నవాబ్ దమ్ బిర్యాని రోజురోజుకీ అభివృద్ధి చెందాలని బిర్యానీ విషయంలో మంచి క్వాలిటీ మైంటైన్ చేసి ప్రజల మెప్పు పొందలి అని దినదినం అభివృద్ధి ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈ నాయకులు కాసి మల్ల హరి నల్లపు కార్తీక్ కంచర్ల వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సుగుణాకర రావు రచించిన ఫైనల్ డయాగ్నోసిస్ పుస్తక ఆవిష్కరణ




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 05 :** విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనలో గురువారం సాయంత్రం విశాఖ అరసం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుగుణాకర రావు రచించిన 'ఫైనల్ డయాగ్నోసిస్' పుస్తక ఆవిష్కరణ జరిగింది. అన్వేక్షికి ఉగాది నవలల పోటీలో ఈ నవల బహుమతి పొందింది. ఈ కార్యక్రమానికి స్టీల్ ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కరుణ రాజు ముఖ్య అతిథిగా హాజరుకాగా సభకు అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించారు. అరసం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతరావు స్వాగతం పలుకగా ప్రముఖ కవి గరిమెళ్ళ నాగేశ్వరరావు పుస్తకాన్ని సమీక్షించారు. ప్రముఖ కవి డాక్టర్ బండి సత్యనారాయణ పుస్తకాన్ని పరిచయం చేశారు. రచయిత డాక్టర్ సుగుణాకర రావు తన స్పందన తెలియజేశారు. అరసం కార్యవర్గ సభ్యులు బసు పోతన వందన సమర్పణ చేశారు.

# నేడు భక్త రామదాసు ఆడిటోరియంలో మహిళల రిజర్వేషన్ల పై సదస్సు : కరపత్రాల ఆవిష్కరణ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం డిసెంబర్ 5 :** మహి మహిళా రిజర్వేషన్లు ముఖ్యంగా బహుజన మహిళల కర్తవ్యాలు అంశంపై రూపొందించిన కరపత్రాలకు గురువారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి భూక్య ఉపేంద్రబాయి , బి.జ్యోతిలు మాట్లాడారు . ఖమ్మం నగరంలోని భక్త రామ దాసు కళాక్షేత్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మహిళా రిజర్వేషన్లు, బహుజన మహిళల ర్తవ్యాలు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలిపారు. తొలుత స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్ ,పాత బస్టాండ్ , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా భక్త రామదాసు కలెక్షేత్రానికి చేరుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు జాన్ బి , త్రివేణి , కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి విజయ , లలిత ,సుభద్ర , నాగేంద్ర , అరుణ , మాధవి , ప్రియాంక ,ఉష ,తారా దేవి , సుజాత ,సుజన , రమని , సంధ్య, చంద్రశ్రీ , శ్రీదేవి, జాన్వి, కల్పన, బుజ్జి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.